



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 196 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 22 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :196 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 22 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## లక్ష ఉద్యోగాలతో ఏపీలో

# అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

## శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో లక్ష మందికి ఉద్యోగావకాశాలు
- ఈనెల 23న కేంద్ర మంత్రులతో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు
- అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు నిర్మాణం.. మరో 6,000 మందికి ఉపాధి
- ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సంపూర్ణ సహకారం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు గత 21 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పాదక సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా), రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఈనెల 23వ తేదీన (సోమవారం) ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులతో కలిసి భూమిపూజ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్నే మార్చగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**లక్ష ఉద్యోగాలతో భారీ ప్రాజెక్టు**

సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయనున్నారు. తొలిదశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, ఈ ప్లాంట్ ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది. దేశీయంగా పెరుగుతున్న ఉక్కు డిమాండ్‌ను అందుకోవడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషించనుంది.

**అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు.. మరో 6,000 ఉద్యోగాలు**

ఈ భారీ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా ఏఎంఎన్ఎస్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా ఒక క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనుంది. ఇందుకోసం అదనంగా రూ.11,198 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 316 ఎకరాల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ పోర్టును అభివృద్ధి చేస్తారు. ఈ పోర్టు నిర్మాణం ద్వారా మరో 6,000 మందికి ఉపాధి లభించనుంది. ఈ స్టీల్ ప్లాంట్, క్యాప్టివ్ పోర్టు రాకతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా (హబ్) రూపాంతరం చెందనుంది.

**ప్రభుత్వం సంపూర్ణ సహకారం**

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోంది. పరిశ్రమకు అవసరమైన నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను శరవేగంగా కల్పిస్తోంది. ప్లాంట్‌ను జాతీయ రహదారి-16తో అనుసంధానించేందుకు 4 లేన్ల రహదారి విస్తరణ పనులను కూడా ప్రభుత్వం చేపట్టింది.

**సీఎం పర్యటన వివరాలు**

సోమవారం జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఆయన అమరావతి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం రాజయ్యపేటకు చేరుకుంటారు.

- మిగతా2లో



## ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రం చేస్తాం ఇజ్రాయెల్ రక్షణ మంత్రి

- యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని స్పష్టీకరణ
- ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉధృతం చేస్తామన్న కాట్జ్
- ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లను లక్ష్యంగా చేసుకుంటామని వెల్లడి

- మిగతా2లో




## దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు?

### స్పీకర్ తీర్పుపై హైకోర్టులో బీజేపీ సవాల్

- తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్న పార్టీ ఫిరాయింపుల అంశం
- ఇటీవల దానం సహా అందరికీ క్లీన్ చిట్ ఇచ్చిన అసెంబ్లీ స్పీకర్
- స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- దానంపై అనర్హత వేటు వేయాలని కోర్టును కోరిన ఏలేటి
- పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టే అవకాశం

- మిగతా2లో



## శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

- టీటీడీ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కోసం టెక్నాలజీ వినియోగించాలని ఆదేశం
- లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు స్పష్టం
- టీటీడీ ద్వారా రూ.750 కోట్లతో 5 వేల నూతన ఆలయాల నిర్మాణ ప్రణాళిక
- పేదలకు వైద్య సేవలు అందించే ప్రాణదానం కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని సూచన

పెన్ పవర్ డెస్క్:కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడటం, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో శనివారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా, పారదర్శకమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలు అందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.

- మిగతా2లో


## తండ్రి గౌరవం కోసం ఒకరు.. ఆస్తుల కోసం మరొకరు!

### సోమిరెడ్డి ఆసక్తికర విశ్లేషణ




- జగన్ తన స్వార్థం కోసం సొంత కుటుంబాన్నే రోడ్డుపైకి ఈడ్చారన్న సోమిరెడ్డి
- తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని జగన్ వేల కోట్లు సంపాదించారని ఆరోపణ
- లోకేశ్ మాత్రం తండ్రి గౌరవం కోసం కృషి చేస్తున్నారని కితాబు

- మిగతా2లో



## దాడులు నిలిపివేసి, హర్మూజ్ జలసంధిని తెరవండి

### ఇరాన్‌కు 22 దేశాల విజ్ఞప్తి

- అరబ్ దేశాలపై దాడులను నిలిపివేయాలని విజ్ఞప్తి
- హర్మూజ్ జలసంధిని తెరవాలన్న 22 దేశాలు
- అదే సమయంలో వాణిజ్య నౌకలు, మౌలిక సదుపాయాలపై దాడులపై ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:అరబ్ దేశాలపై దాడులను నిలిపివేసి, హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని యూకే, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ, బహ్రెయిన్ సహా 22 దేశాలు ఇరాన్‌కు విజ్ఞప్తి చేశాయి. అమెరికా-ఇజ్రాయెల్,

- మిగతా2లో

## ఆధునిక యుద్ధాలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి



- యుద్ధం అంటే సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదన్న రాజ్‌నాథ్
- సరిహద్దులను దాటి ఆర్థిక, డిజిటల్, ఇంధన భద్రతలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య
- ప్రతి పౌరుడు, యువత దేశ రక్షణకు సిద్ధమై ఉండాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:ఆధునిక యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను, సైబర్ స్పేస్‌ను దెబ్బతీస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని అన్నారు. యుద్ధం సరిహద్దులను దాటి ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలో భాగమయ్యాయని పేర్కొన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి దేశపౌరుడు అన్ని సమయాల్లో దేశ రక్షణకు సిద్ధమై ఉండాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. ఆధునిక యుద్ధాలకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా సాయుధ దళాలకు ఆధునాతన, స్వదేశీ ఆయుధాలు,

- మిగతా2లో

### పీఎస్‌యూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కి పెంపు..

## సానుకూలంగా ప్రభుత్వం!

- ప్రతిపాదనకు కేబినెట్ సబ్ కమిటీ సూత్రప్రాయ అంగీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 8,500 మందికి లబ్ధి చేకూరే అవకాశం
- త్వరలో ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్

పెన్ పవర్ డెస్క్:ఏపీలోని ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూ), గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. వీరి పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

- మిగతా2లో

## తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- తిరుమలలో సీఎం చంద్రబాబు పర్యటన
- తిరుమలలో ఫుడ్, వాటర్ అనాలసిస్ ల్యాబ్ ప్రారంభం
- రూ.25 కోట్ల వ్యయంతో టీటీడీ ఆధ్వర్యంలో ల్యాబ్ నిర్మాణం
- మనవడు దేవాన్ష్ పుట్టినరోజున కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనం
- అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం అందించిన సీఎం కుటుంబం

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

## ఆచితూచి రూపొందించిన

# వాస్తవిక బడ్జెట్

ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భౌగోళిక పరిస్థితులు, రాష్ట్ర ఆర్థిక వనరులు, పెరుగుతున్న ద్రవోల్బణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి రూపొందించిన వాస్తవిక బడ్జెట్‌గా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కనబడుతుంది. ప్రతిపాదించిన 3,24,234 కోట్ల బడ్జెట్‌లో ప్రాధాన్యతా రంగాలుగా విద్యారంగానికి రూ. 26,674 (8.22%) కోట్లు, వైద్య రంగానికి రూ. 13,679 (4.21%) కోట్లు, వ్యవసాయ రంగానికి రూ. 23,179 (7.14%) కోట్లు బీసీ సంక్షేమ రంగానికి రూ. 12,511 (3.85%) కోట్లు, గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్‌లు ఉన్నాయి. సామాన్యుని సంపాదనలో సింహభాగం విద్యా, వైద్యలకే ఖర్చు అవుతుంది. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేసిన రాష్ట్రాలు అభివృద్ధి సూచికలో ముందు వరుసలో ఉన్నాయి. గత బడ్జెట్‌తో పోల్చుకుంటే ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి, వైద్య రంగానికి, బీసీ సంక్షేమానికి అధికంగా కేటాయించారు. విద్య వైద్య రంగానికి అధిక కేటాయింపులు చేస్తే ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందే అవకాశం మెరుగవుతుంది. దేశంలో నాణ్యమైన విద్యను అందించడం కోసం ఆయా రాష్ట్రాలు వాటి బడ్జెట్లో బిహార్ 21.7% ఢిల్లీ 21.4% రాజస్థాన్ 19% హిమాచల్ ప్రదేశ్ 18.9% విద్యా రంగానికి నిధులు కేటాయించాయి. అదే దక్షిణాది రాష్ట్రాల బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపుల్ని ఒకసారి పరిశీలిస్తే, తమిళనాడు 14%, ఒడిస్సా 14% కేరళ 13.4% ఆంధ్రప్రదేశ్ 12.6% కేటాయింపులు జరిపాయి. మేము అధికారంలోకి వస్తే విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల బడ్జెట్లలో 7.3% ,7.57%, 8.22% నిధులు మాత్రమే కేటాయించింది.

బడ్జెట్‌లో చెబుతున్నట్లు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి కనీసం 9 వేల కోట్లు, పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించడానికి 250 కోట్లు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం 170 కోట్లు, పాలిటె క్నిక్ కళాశాల అప్‌గ్రెడేషన్ కోసం 2500 కోట్లు అవసరంఅవుతాయని విద్యాశాఖ ప్రాథమిక అంచనా వేసింది. తీరా బడ్జెట్ కేటాయింపులు పరిశీలిస్తే, విద్యారంగానికి గత సంవత్సరంతో పోల్చితే 0.65% అధికంగా కేటాయింపులు ఈ బడ్జెట్‌లో జరిగాయి. ఈ నామమాత్రం పెంపుదల కేటాయింపులతో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రపంచ స్థాయితో పోటీపడాలన్న ప్రభుత్వ లక్ష్యం ఏ విధంగా నెరవేరుతుందన్నది ప్రశ్న. అయితే బడ్జెట్‌లో విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఐటీఐ, ఐటీసీల్లో చదివే విద్యార్థులకు 2000 స్కాలర్షిప్ అందించే ప్రతిపాదనలు హర్షనీయం. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి 33 జిల్లాలలో 1,362 ప్రీ-ప్రైమరీ సెక్షన్లు ఏర్పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని 2,000 నుండి 2,500 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం ప్రాథమిక విద్య బలోపేతానికి దోహదపడుతాయి. చదువు లేకపోతే జ్ఞానం రాదు, జ్ఞానం రాకపోతే నైతిక విలువలు ఉండవు, నైతిక విలువలు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదు, సమాజంలోని అట్టడుగు వర్గాలకు విద్య ఉంటే ఇవన్నీ సాధ్యమవుతాయని పూలే చెప్పిన మాటలు గమనంలోకి తీసుకొని విద్యారంగానికి కనీసం 15%- 20% నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరిగింది. బడ్జెట్‌లో 4.21% నిధులతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకి నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించడం కష్టం. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే కేవలం రూ.1286 కోట్లు ఈ బడ్జెట్లో అధికంగా వైద్యరంగానికి కేటాయించడం జరిగింది. రాష్ట్రంలోని ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అందిస్తామని బడ్జెట్లో ప్రకటించారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ఈ పథకం దోహదపడుతుంది. కానీ వైద్య రంగానికి తక్కువ కేటాయింపులతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎలా అందించగలం.

తెలంగాణ రాష్ట్రంలో 56.39% బీసీలు ఉన్నారని ప్రభుత్వ అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 3.85% నిధుల కేటాయింపు మాత్రమే జరిగింది. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు మరీ ఇంత తక్కువ బడ్జెట్ కేటాయింపులు వారి సంక్షేమానికి ఏ విధంగా సరిపడతాయి? ఎస్సీ ఎస్టీ మైనారిటీల సంక్షేమానికి కూడా కేటాయింపుల్లో ఏ పెంపుదలా లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలకు కేటాయించిన నిధులకు ఏ మాత్రం పొంతన లేదు. విద్యారంగానికి ప్రాధాన్యతమిస్తున్నామని చెబుతూనే నామమాత్ర పెంపుతో కేటాయింపులు జరిపారు. రైతును రాజును చేస్తామని చెబుతూ రైతన్న సంక్షేమానికి, వ్యవసాయానికి వెన్ను దన్నుగా నిలిచే చర్యలు లేకపోవడం గమనార్హం. ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమని కట్టుబడి ఉన్నామని చెబుతూ పీఆర్సీపై ఎలాంటి ప్రతిపాదన లేకపోవడం, కేవలం ఈహెచ్ఎస్ గురించిన ప్రస్తావన చేశారు. స్థూలంగా బడ్జెట్‌ని విశ్లేషిస్తే అంతంత మాత్రమే ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రపంచ వ్యాప్త భౌగోళిక పరిస్థితికి అడ్డం పడుతూ సంక్షేమ రంగానికి నిధుల కేటాయింపు కొనసాగిస్తూ ఆచితూచి రూపొందించిన వాస్తవిక బడ్జెట్‌గా ఉంది.

# శ్రీవారి క్షేత్ర పవిత్రతను కాపాడటమే మా ప్రధాన లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

**సాంకేతికతతో సామాన్యులకు పెద్దపీట**

సామాన్య భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ సహాయంతో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించి, వారికి సులభంగా, త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించాలని ఆదేశించారు. ఇది భక్తులపై మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, దర్శన ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ప్రసాదం నాణ్యతలో రాజీ వద్దు**

శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యి, ఇతర ముడి సరుకుల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను పటిష్టంగా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఇవ్వరాదని స్పష్టం చేశారు. తాను స్వయంగా కొందరు భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు.

**పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట**

“పేదల సేవయే భగవంతుని సేవ” అనే స్ఫూర్తితో టీటీడీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ వంటి వైద్య సంస్థల ద్వారా అందిస్తున్న సేవలపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. అరుదైన వ్యాధులతో బాధపడే పేద రోగుల చికిత్స కోసం ప్రాణదానం ట్రస్ట్ ద్వారా నెలకు అదనంగా రూ.1 కోటి నిధులను సమకూరుస్తున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దివంగత ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన అన్నదానం కార్యక్రమాన్ని టీటీడీ పరిధిలోని 57 ఆలయాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, త్వరలోనే మరో 4 ఆలయాల్లో ప్రారంభిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రధాన దేవాలయాల్లో కూడా అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. ధర్మప్రచారంలో భాగంగా టీటీడీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.750 కోట్ల వ్యయంతో 5,000 నూతన ఆలయాల నిర్మాణ ప్రణాళికను ముఖ్యమంత్రి సమీక్షించారు. అంతేకాకుండా, దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ తిరుమల శ్రీవారి ఆలయం తరహాలో ఆలయాలు నిర్మించే ప్రతిపాదనలపై దృష్టి సారించాలని ఆదేశించారు.

**శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలి**

తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 17.12 లక్షల మంది సేవకులు తమ సేవలను అందించారని, సాధారణ రోజుల్లో 3000 మంది, రద్దీ రోజుల్లో 4000 మంది వరకు సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని అధికారులు సీఎంకు వివరించారు. అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రం చేస్తాం

ఇరాన్‌పై వచ్చేవారం దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉద్ధృతం చేస్తామని కాట్జ్ తెలిపినట్లుగా ఇజ్రాయెల్ పత్రిక ఒకటి తెలిపింది. ఇరాన్ పాలకులు, ఆ దేశానికి ఆదాయవనరుగా ఉన్న మౌలిక సదుపాయాలపై తమ రెండు దేశాలు జరిపే దాడులు మరింత పెరుగుతాయని అన్నారు. ఈ యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని కాట్జ్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు పొంచి ఉన్న ముప్పు తొలగిపోయే వరకు ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేశారు.

ఇరాన్‌పై క్రమంగా సైనిక చర్యను తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ మంత్రి నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇరాన్ నుంచి అణుముప్పును తొలగించడం, దాని సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడం, ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛను కల్పించడమే తమ ముందున్న లక్ష్యాలని అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ అన్నారు.

# దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు?

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం ఇప్పుడు న్యాయస్థానానికి చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని తన పిటిషన్ లో ఆయన కోర్టును కోరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయాన్ని ఏలేటి తన పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడం పక్కాగా ఫిరాయింపు కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు.

నామినేషన్ పత్రాలనే ఆధారంగా తీసుకుని దానం నాగేందర్‌పై తక్షణమే అనర్హత వేటు వేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, పార్టీ మారినప్పటి నుంచి ఆయన ఎమ్మెల్యేగా పొందుతున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై సోమవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరైన నేపథ్యంలో, దానం నాగేందర్ కేసులో హైకోర్టు ఇచ్చే తీర్పు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తును కూడా శాసించే అవకాశం ఉంది.

# తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

తిరుమల శ్రీవారి భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచే దిశగా కీలక అడుగు పడింది. తిరుమలలో స్టేట్ ఫుడ్ లాబరేటరీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్మించిన అత్యాధునిక వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి, పప్పులు, ఇతర ముడిసరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించి, భక్తులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రసాదాలు అందించాలనే లక్ష్యంతో ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల వచ్చిన సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మహాద్వారం ద్వారా నేరుగా ఆలయ ప్రవేశం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తన ఆనవాయతీని కొనసాగిస్తూ సామాన్య భక్తుడిలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే స్వామివారి దర్శనానికి వెళ్లారు. సీఎం అయిన తొలిసారి నుంచి ఆయన ఇదే పద్ధతిని పాటిస్తున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించగా, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏటా మనవడు దేవాన్ష్ పుట్టినరోజున అన్నదాన ట్రస్టుకు విరాళం ఇచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం కొనసాగిస్తోంది. ఈ ఏడాది కూడా ఒకరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షల విరాళాన్ని అన్నదానం ట్రస్టుకు అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 12 సార్లు ఈ విరాళాన్ని అందించారు.

దర్శనానంతరం సీఎం, ఆయన కుటుంబ సభ్యులు కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. అక్కడ భోజనం చేస్తున్న భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించి, వారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాడ వీధుల్లో నడుచుకుంటూ వెళు తున్న ముఖ్యమంత్రిని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఈ క్రమంలో, చంద్రబాబు తన సెక్యూరిటీ ప్రోటోకాల్ ను పక్కనపెట్టి, నేరుగా భక్తుల వద్దకు వెళ్లి వారితో కరచాలనం చేస్తూ, ఫొటోలు దిగుతూ ఆనందం కలిగించారు. ఈ క్రమంలో ఓ భక్తురాలు సీఎంకు కరుంగళి మాలను బహూకరించగా, ఆయన ఆప్యాయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా తిరుమలలో అందుతున్న సౌకర్యాలపై సీఎం భక్తులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యత గురించి అడగ్గా, గతంతో పోలిస్తే నాణ్యత చాలా మెరుగుపడిందని, రుచి బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని కొందరు భక్తులు కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# లక్ష ఉద్యోగాలతో ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

- మొదటి పేజి తరువాయి

మధ్యాహ్నం 3:40 గంటలకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ నమూనాను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించి, అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిశాక తిరిగి అమరావతికి పయనమవుతారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, టి.జి.

భరత్, ఎంపీ సి.ఎం. రమేశ్ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## పీఎస్‌యూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కి పెంపు.. సానుకూలంగా ప్రభుత్వం!

- మొదటి పేజి తరువాయి

ఈ అంశంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ అంశంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పురపాలక శాఖ మంత్రి నారాయణలతో కూడిన కమిటీ ఇప్పటికే సమావేశమైంది. పదవీ విరమణ వయసు పెంపునకు ఈ కమిటీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. ఈ నిర్ణయం అమలైతే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,500 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.

ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, 9, 10 షెడ్యూల్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై దృష్టి సారించి, మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వయసు పెంపు వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం వంటి అంశాలను కూడా కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# దాడులు నిలిపివేసి, హర్మూజ్ జలసంధిని తెరవండి

- మొదటి పేజి తరువాయి

ఇరాన్ యుద్ధం 22వ రోజుకు చేరిన విషయం తెలిసిందే. దాడులు, ప్రతిదాడులు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ అరబ్ దేశాల్లోని అమెరికా సదుపాయాలపై వైమానిక, డ్రోన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో 22 దేశాలు కలిసి ఇరాన్‌కు విజ్ఞప్తి చేశాయి. మరోవైపు వాణిజ్య నౌకలు, ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఈ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇరాన్ చర్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ దేశాలు సంయుక్త ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**డిగో గార్సియాపై దాడి.. తీవ్రంగా స్పందించిన బ్రిటన్**

హిందూ మహాసముద్రంలోని డిగో గార్సియా ద్వీపంలో ఉన్న యూఎస్-యూకే సైనిక స్థావరం లక్ష్యంగా ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడింది. ఈ దాడిని బ్రిటన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ దాడులు దుస్సాహసంగా అభివర్ణించింది. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు, హర్మూజ్ జలసంధి మూసివేత వంటివి తమ ప్రయోజనాలకు, తమ మిత్రదేశాలకు ముప్పుగా బ్రిటన్ రక్షణ శాఖ తెలిపింది.

# తండ్రి గౌరవం కోసం ఒకరు.. ఆస్తుల కోసం మరొకరు!

వైఎస్ కుటుంబంలో ముదిరిన ఆస్తుల తగాదాపై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కన్నతల్లి విజయమ్మే స్వయంగా అఫిడవిట్ విడుదల చేసి ఆవేదన వ్యక్తం చేయడం చూస్తుంటే, జగన్ తన స్వార్థం కోసం కుటుంబాన్ని ఎంతలా రోడ్డుపైకి ఈడ్చారో అర్థమవుతుందని ఆయన మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు గడించారని, కానీ ఇప్పుడు అవే ఆస్తుల విషయంలో తల్లికి, చెల్లి షర్మిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి వ్యతిరేకంగా తన సొంత మీడియా సంస్థల్లోనే కథనాలు రాయించిన ఘనత ఒక్క జగన్‌కే దక్కుతుందని, ఇది అత్యంత దారుణమని ఆయన విమర్శించారు. ఆస్తుల కోసం కన్నతల్లిని కూడా గౌరవించకుండా ఆమెను కోర్టుల చుట్టూ, మీడియా ముందుకు వచ్చేలా చేయడం వైఎస్సార్ ఆశయాలకే విరుద్ధమని సోమిరెడ్డి పేర్కొన్నారు. జగన్ తీరుకు భిన్నంగా నారా లోకేశ్ ప్రవర్తన ఉందని సోమిరెడ్డి కొనియాడారు. తండ్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టినప్పుడు, లోకేశ్ విశ్రమించకుండా పోరాడి మళ్ళీ ఆయన్ను ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టే వరకు శ్రమించారని గుర్తు చేశారు. ఒకవైపు జగన్ తన కుటుంబంలో ఆస్తుల కోసం చిచ్చులు పెడుతుంటే, లోకేశ్ మాత్రం తండ్రి గౌరవం కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని సోమిరెడ్డి విశ్లేషించారు.

## ఆధునిక యుద్ధాలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశ రక్షణలో యువత తనవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, యువత దేశం కోసం ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. సైన్యం, పౌరులు బలంగా ఉంటేనే దేశం ముందుకు సాగుతుందని అన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. పీపీపీ నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారని, ఇది చారిత్రాత్మక ముందడుగు అన్నారు. ఇది దేశ ‘నారీ శక్తి’ని మరింత బలోపేతం చేస్తోందని అన్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కుల అందజ

**విజయనగరం టౌన్, పెన్ పవర్, మార్చి 21:** విజయనగరం నియోజకవర్గానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన సుమారు ఆరు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల ఇరువై ఎనిమిది రూపాయల విలువల గల చెక్కులను శని వారం విజయనగర శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా ఎదుర్కొంటున్న మా కష్టాలను ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి తీసుకురాగానే వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మాకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే గారికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.



పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# కూటమి ప్రభుత్వంలో అభివృద్దే ప్రధాన ఎజెండా

–స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 20) :** నర్సీపట్నం మండలం మెట్టపాలెంలో నూతన పంచాయతీ భవనాన్ని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం నిధులు రూ. 43.60 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భవనాన్ని ప్రారంభించి నిధులు ఇవ్వకుండా ఈ భవన నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేయగా, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకంగా రూ. 22 లక్షలు మంజూరు చేసి పూర్తి చేశామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, తొలి ప్రాధాన్యతగా వైద్యరంగాన్ని అభివృద్ధి చేసి నర్సీపట్నం ఆసుపత్రిని జిల్లాలోనే నంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం రెండేళ్లలో సుమారు రూ. 425 కోట్లు తీసుకువచ్చామని స్పీకర్ వెల్లడించారు. ఇప్పటికే 80 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా మెట్టపాలెంలో ఐదు రోడ్ల నిర్మాణానికి రూ. 35 లక్షలు, రెండో విడతలో ఎనిమిది రోడ్లకు రూ. 30 లక్షలు కేటాయించినట్లు వివరించారు. అలాగే గ్రామాల్లో శ్మశానవాటికల నిర్మాణానికి కూడా అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ 60 పంచాయతీలకు నిధులు కేటాయించామని, ఇందులో మెట్టపాలెం, మొండికండి గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున మంజూరు చేశామన్నారు. తారు రోడ్ల విషయానికొస్తే మొండికండి నుంచి వేములపూడి వరకు రూ. 80 లక్షలు, అప్పన్నపాలెం నుంచి మెట్టపాలెం రోడ్డుకు రూ. 87 లక్షలు వెచ్చించామన్నారు. బుచ్చన్నపాలెం వద్ద వంతెన నిర్మాణానికి రూ. 35 లక్షలు కేటాయించామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో కేవలం నర్సీపట్నం మండలానికే ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ. 8.44 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు స్పీకర్ స్పష్టం చేశారు. పంచాయతీల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో వేములపూడి, గబ్బాడ, ఎరకన్నపాలెం, దుగ్గాడ, మెట్టపాలెం గ్రామాలకు సమర్థులైన అధికారులను నియమించామన్నారు. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, తన స్నేహితుల సహకారంతో నర్సీపట్నం స్థానిక పెద్ద చెరువులో 108 అడుగుల శివపార్వతుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. రావణాపల్లి రిజర్వాయర్ నుంచి ఈ చెరువుకు నీరు వస్తుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం గొప్ప పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూకాలమ్మ పండుగను బ్రహ్మాండంగా నిర్వహించామని, రాబోయే 31, 1 తేదీల్లో జరిగే మరిడమ్మ పండుగను కూడా ఘనంగా నిర్వహించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగస్వామి, ఎమ్ పి టి సి బోళం రాంప్రసాద్, సర్పంచ్ కుంద్రపు అర్జున, పార్టీ మండలం ప్రెసిడెంట్ సుకల అప్పలనాయుడు, తహసిల్దార్ రామారావు, ఎండిఓ ఉషశ్రీ, డిఈఈ పిఆర్ ఈశ్వరరావు ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న గిరిజన సర్పంచులు

గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి సమక్షంలో చేరిక.



**సాలూరు పెన్ పవర్ మార్చి21:** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం లో ఆరు గిరిజన పంచాయతీలు శతాభి గుంటూరు, తంగలాం, బుర్ర మామిడి, గరిసిగుడ్డి సర్పంచులు సమక్షంలో సుమారు 400 కుటుంబాలు మంత్రి సంధ్యారాణి సమక్షంలో శనివారం ఉదయం శతాభి గ్రామములో టిడిపిలో చేరారు వారికి మంత్రి సంధ్యారాణి ఆహ్వానించారు మంత్రి సంధ్యారాణి గిరిజనులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గత ప్రభుత్వం తాగునీరు సాగునీరు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గిరిజనులకు అందలేదని అన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని ఆశాభావంతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని మంత్రి సంధ్యారాణి అన్నారు గిరి పుత్రులకు ప్రజా సంక్షేమ పథకాలు ఖచ్చితముగా అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మాజీ వైసిపి నాయకులు బి ఆనంద్ కుమార్ సోములు రాజు సింహాచలం అప్పలస్వామి, మాట్లాడుతూ 18 సంవత్సరాలగా కాంగ్రెస్ వైసిపి ప్రభుత్వములో పనిచేశామని ఎటువంటి ప్రభుత్వ పథకాలు గిరిజనులకు అందడం లేదని వారి పరిపాలనపై విరక్తి చెంది టిడిపి పార్టీలో చేరామని గిరిజనులు తెలిపారు ఈ కార్యక్రమానికి సాలూరు రూరల్ మక్కువ పాచిపెంట మండల టిడిపి అధ్యక్షులు మరియు టిడిపి నాయకులు పూసర్ల నర్సింగరావు. జనసేన మండల అధ్యక్షులు గొర్లె జగదీశ్వర్ రావు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 21 :** నక్కపల్లి మండలం తమ్మయ్యపేట వద్ద ఈ నెల 23న జరగనున్న ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్, ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్న ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో శనివారం అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. హెలిప్యాడ్ ప్రాంతం, సభా ప్రాంగణం, కాన్వాయ్ మార్గాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే ప్రదేశం నుండి సభా వేదిక వరకు ప్రతి ప్రాంతంలో పోలీసు బందోబస్తు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రతి శాఖకు బాధ్యతలు స్పష్టంగా కేటాయించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. సభకు వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు హెచ్.డి. కుమారస్వామి, కింజరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనిత తదితరులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఈ స్టీల్ ప్లాంట్ కీలకమని పేర్కొన్నారు. భారీ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. సమన్వయంతో కార్యక్రమం విజయవంతం, భద్రతా నిబంధనల్లో ఎలాంటి రాజీ ఉండకూడదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు చిహ్నం, కార్గిల్ విక్టరీ పార్క్!





- శ్రీకాకుళంలో 2 కోట్లతో సుడా ఆధ్వర్యంలో నిర్మాణం
- అట్టహాసంగా ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు


**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 21:** కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన జిల్లా ముద్దుబిడ్డ, అమరవీరుడు చింతాడ మోహనరావు సాహసాన్ని స్మరించుకునేలా ఈ పార్కును తీర్చిదిద్దడం గర్వకారణమని, వినోదం కోసం వైజాగ్ వెళ్లాల్సిన పనిలేకుండా జిల్లా కేంద్రంలోనే అద్భుతమైన వసతులు కల్పించామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం ఏపీహెచ్‌బీ కాలనీలో 2 కోట్ల వ్యయంతో సుడా ఆధ్వర్యంలో నిర్మించిన 'కార్గిల్ విక్టరీ పార్కు'ను ఆయన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రులు పార్కులోని క్రీడా ప్రాంగణాలను పరిశీలించి, స్వయంగా బ్యాట్ పట్టి బాక్స్ క్రికెట్, పికిల్ బాల్ ఆడి సందడి చేశారు. యుద్ధంలో గాయపడిన హవిల్దార్ చిన్ని సింహాచలం, హవిల్దార్ టొంప నీలాచలం సహా ఆ పోరులో పాల్గొన్న జిల్లాకు చెందిన 58 మంది యోధుల చరిత్రను నేటి తరం తెలుసుకునేలా పార్కులో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషమని, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీలు ఈ ప్రాజెక్టు కోసం ఎంతో కష్టపడ్డారని మంత్రి కొనియాడారు.

ఇది పూర్తిస్థాయిలో 'యూజర్ ఫ్రెండ్లీ' పార్కని, ఇందులో ఓపెన్ ఎయిర్ థియేటర్, ఎల్‌సీడీ ప్రాజెక్టర్ స్క్రీన్, సోలార్ దీపాలు, స్ప్రింక్లర్ వ్యవస్థను ఏర్పాటు చేశామని జిల్లా కలక్టర్ వివరించారు. పార్కులోకి ప్రవేశం ఉచితం కాగా, క్రీడా కోర్టులను వినియోగించుకునే వారి నుంచి వసూలు చేసే స్వల్ప ఛార్జీలతోనే పార్కు నిర్వహణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

జిల్లా కేంద్రంలో అభివృద్ధికి ఈ పార్కు ఒక 'ట్రయల్ రన్' మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని భారీ అభివృద్ధి పనులు చేపడతామని స్థనిక ఎమ్మెల్యే గొండు శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోరికాన రవికుమార్, ఇంజనీర్ సుగుణాకర్, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒడిషాకు చెందిన ప్రైవేటు ట్రావెల్ బస్సు దగ్గం







– బస్సు వెనుక టైరు పేలి మంటలు వ్యాప్తి, ప్రయాణికులు సురక్షితం.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 21 :** విజయనగరం జిల్లా రామబద్రపురం సమీపంలో ఒడిషాకు చెందిన ప్రైవేటు ట్రావెల్ బస్సు శనివారం తెల్లవారుజామున దగ్గమయ్యింది. డ్రైవర్ అప్రమత్తం అవ్వడంతో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా భయటపడటంతో పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు.

భువనేశ్వర్ నుండి మల్కాన్ గిరి వెళ్తున్న ఒడిశాకు చెందిన ప్రైవేట్ ఏసీ బస్సు శనివారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతైంది. రామభద్రపురం మండల కేంద్రానికి సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

బస్సు నెంబరు ఠాణ 02 జఎ 4002 నంబర్ గల శ్రీ నేలకంటేశ్వర ఆరెంజ్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ ఏసీ బస్సు శుక్రవారం రాత్రి భువనేశ్వర్ నుంచి రాత్రి 7:45 గంటలకు మల్కాన్ గిరి వైపు బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో రామభద్రపురం సమీపానికి చేరుకున్నప్పుడు బస్సు వెనుక టైరు అకస్మాత్తుగా పేలి మంటలు చెలరేగాయి.

పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సులో ఉన్న మొత్తం 42 మంది ప్రయాణికులను వెంటనే బయటకు దింపాడు, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో చిత్రకొండ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే నంబూకిల్లా కూడా ఉన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు, బాడంగి అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

అయితే అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణికురాలు తన బ్యాగులో సుమారు పది లక్షలు విలువైన బంగారం ఉందని పోలీసులకు చెప్పగా పోలీసులు ఆమే కూర్చున్న సీటు ఆదారంగా వెతకగా అప్పటికే బంగారం కాలిపోగా వాటిని వెతికి ప్రయాణికురాలికి సిఐ తిరిగి అప్పగించారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

- మద్యం తాగి వాహనాన్ని నడిపితే జరిమానా తప్పదు
- గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 21:**వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట తీసుకెళ్లాలని ఎస్సై సురేష్ సూచించారు. శనివారం గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేకంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే రూ.10,000 జరిమానా విధిస్తామని, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000, హెల్మెట్ లేకుండా ప్రయాణించినా తగిన చలానా విధిస్తామని తెలిపారు.అలాగే విద్యార్థులు సెలవులకు వచ్చిన సమయంలో మైనర్లకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు మానుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

## ఉత్తరవల్లి మాజీ సర్పంచ్ మండల రమణ మోహన రావు (చంటి) మృతి పట్ల కిమిడి కళావెంకట రావు తీవ్ర సంతాపం.

**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 21.**




ఉత్తరావల్లి మాజీ సర్పంచ్ మండల రమణ మోహనరావు అకాలమరణ వార్తను తెలుసుకొనిబయలుదేరి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించిన కళావెంకట రావు .

చీపురుపల్లి: మెరకముడిదాం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఉత్తరవల్లి మండల రమణ మోహన రావు (చంటి) గారి అకాల మరణం పట్ల టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళావెంకట రావు గారు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కళావెంకటరావు గారు మాట్లాడుతూ.. చంటి గారి మరణం పార్టీకి, ముఖ్యంగా మెరకముడిదాం మండలానికి తీరని లోటని పేర్కొన్నారు. సర్పంచ్‌గా ఆయన అందించిన సేవలు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ప్రజలతో మమేకమై, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమించిన నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.

## కోర్ర వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జి.తీములబంధ గ్రామంలో కోర్ర మల్లన్న, జోష్ణ దంపతుల కుమారుడి వివాహం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర వైసీపీ ఎస్టీ సెల్ మహిళ అధ్యక్షురాలు, ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ,సర్పంచ్ కొర్ర సుభద్ర,వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిబాబు, నాయకులు రమేష్,వంతల అరుణ్ కుమార్,పాతూను లక్ష్మణ్, అంజి, శ్రీరాములు,బాబీ వి.చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం సహాయ నిధి అందజేత




**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 21:**జీవీఎంసీ 72వ వార్డులో సిహెచ్ రోహిత్ కి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2,97,048 అక్షరాల రెండు లక్షల తొంభై ఏడు వేల రూపాయలు మాత్రమే ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , అక్కిన లక్ష్మణరావు చేతుల మీదుగా గాజువాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రసాదు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. సెక్రటరీ సిహెచ్ కన్నారావు , డి విజయసాయి , డి వి సత్యారావు , బి సురేష్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న గంకల కవిత అప్పారావు యాదవ్





**అల్లా కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలి :గంకల**

**క్రమశిక్షణ,త్యాగం, దానధర్మాలకు ప్రతీక రంజాన్ :గంకల**

**విశాఖ మార్చ్ 21(పెన్ పవర్)**జీవీఎంసీ 48వ వార్డు శ్రీనివాస్ నగర్ లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. 48వ వార్డు మాజీ కార్పొరేటర్,మాజీ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,మాజీ జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ శ్రీనివాస్ నగర్ మస్జీద్ వద్దకు వెళ్లి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు,సామూహిక ప్రార్థనలు నిర్వహించి భక్తిని చాటుకున్నారని,అల్లా కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని గంకల కవిత అప్పారావు యాదవ్ అన్నారు.రంజాన్ మాసం అంటేనే క్రమశిక్షణ,త్యాగం, దానధర్మాలకు ప్రతీక అని పేర్కొన్నారు.స్నేహం, సామరస్యాలను పెంపొందించే వివిధ మతాల పండగలను ఐకమత్యంగా జరుపుకోవడం మతసామరస్యానికి దోహదపడుతుందని కొనియాడారు. శాంతి సామరస్యాన్ని స్నేహభావాన్ని అన్ని పండుగ దినాల్లో చాటి చెప్పడమే మానవ పరమార్ధమన్నారు.హిందూ ముస్లింలు సోదరాభావంతో మెలుగాలన్నారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు.అనంతరం శ్రీనివాస్ నగర్ లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారం చూపుతామన్నారు.

## ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ



**ఎంవీపీ మార్చ్ 21(పెన్ పవర్)** విశాఖపట్నం, ఎంవీపీ కాలనీ: ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వి టి అండ్ టీ (విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం) ఫౌండేషన్ సంయుక్తముగా వీల్ చైర్ పంపిణీ కార్యక్రమం ఎంవీపీ లోని వి టి అండ్ టీ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు కె.వి. రమణ, వికే గ్రూప్ అప్పలనాయుడు, ఆర్. మణిభూషణ్ కుమార్ హాజరయ్యారు.

ముఖ్య అతిథి కె.వి. రమణ మాట్లాడుతూ, “సమాజ సేవ చేయడం అనేది ఒకటి, నడవలేని వారికి ఆసరా ఇవ్వడం మరొకటి. ఆయుర్ జీవ ఫౌండేషన్ వారు రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మరియు వి టి అండ్ టీ ఫౌండేషన్‌తో కలిసి వీల్ చైర్ అందించడం గొప్ప విషయం” అని ప్రశంసించారు.

అప్పలనాయుడు గారు మాట్లాడుతూ, వికలాంగుల కోసం ఇటువంటి సేవ చేయడం ఎంతో విలువైనదని, తాను కూడా ఇలాంటి సేవలను నిర్వహించిన అనుభవం ఉన్నందున ఈ సేవ యొక్క గొప్పతనం తెలుసునని ఎలాంటి మరిన్ని చేయాలని అందుకు తనవంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు.

మణిభూషణ్ కుమార్ మాట్లాడుతూ, లక్ష్మీ పరిస్థితి తెలిసి ఆమెకు వీల్ చైర్ అవసరం ఉందని గుర్తించి అనేక మందిని సంప్రదించినప్పటికీ ఖరీదు ఎక్కువగా ఉండటం వల్ల సాధ్యం కాలేదని చెప్పారు. అదేసమయంలో ఆయుర్ జీవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎస్. సుబ్బలక్ష్మి సంప్రదించగా, వెంటనే సహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆయుర్ జీవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎస్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, తమ సంస్థ మహిళా సాధికారత, పిల్లల ఆరోగ్యం, విద్య, చైల్డ్ ప్రొటెక్షన్, పౌష్టికాహార పంపిణీ, స్కిల్ డెవలప్మెంట్ మరియు పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో సేవలు అందిస్తోందని తెలిపారు. ఈసేవలలో భాగంగా వికలాంగులకు కూడా సహాయం చేయాలనే ఉద్దేశంతో వీల్ చైర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఒక కార్యక్రమంలో ఒకరికి వీల్ చైర్ అవసరం ఉందని గుర్తించి వారికోసం ప్రయత్నించగా రెడ్ క్రస్స్ సోకిటి , రోటరీ క్లబ్ వారు మాకు అందించారు. అలా ఈ యొక్క వీల్ చైర్ని అండిచగలుగుతున్నాదుకు నాకు చసంతృప్తిగా ఉందని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సింహాచలం నివాసి, 35 సంవత్సరాల వయస్సు గల ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ మహిళ శ్రీమతి లక్ష్మీకి వీల్ చైర్‌ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

సహాయం అందుకున్న లక్ష్మీ మాట్లాడుతూ, “ఇలాంటి అమూల్యమైన సహాయం అందించిన ఆయుర్ జీవ ఫౌండేషన్ మరియు వి టి అండ్ టీ ఫౌండేషన్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సహాయం నాకు కొత్త ధైర్యాన్ని ఇచ్చింది. ఇప్పుడు నేను స్వయంగా కొన్ని పనులు చేసుకునే స్థితిలోకి వచ్చాను” అని ఆనందం వ్యక్తం చేశారు. ఆమె డిగ్రీ వరకు చదివినట్లు, భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఒక కుమారుడిని చదివిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సుబ్బలక్ష్మి , లక్ష్మీ భర్తకు అవసరమైన ఆరోగ్య సహాయం మరియు కుమారుడి విద్యకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి అందరి సహకారం అవసరమని, సమాజం కలిసికట్టుగా ముందుకు వస్తే మరింత మందికి సహాయం చేయగలమని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కె.వి. రమణ, అప్పలనాయుడు, మణిభూషణ్ కుమార్, ఆయుర్ జీవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎస్. సుబ్బలక్ష్మి, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎస్. అరుణ్, రాజేశ్వరి, బ్రహ్మకుమారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చింతపల్లి తాలూకా జేఏసీ చైర్మన్ గా బుక్క చిట్టిబాబు, జనరల్ సెక్రటరీగా దేపూరు శశి కుమార్ ఎన్నిక.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 21.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ (ఏపీ జెఏసి) చింతపల్లి తాలూకా కార్యవర్గ ఎన్నికలలో జేఏసీ చైర్మన్ గా బుక్కా చిట్టిబాబు, జనరల్ సెక్రెటరీగా డి శశి కుమార్ ఎన్నికయ్యారు. శనివారం స్థానిక గిరిజన భవన్లో జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ యువి గిరి, కో చైర్మన్ కుడుముల వెంకటరమణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సేవా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో చింతపల్లి తాలూకా జేఏసీ చైర్మన్గా బీ. చిట్టిబాబు, జనరల్ సెక్రటరీగా డి శశి కుమార్ ఎన్నిక కాగా, కు చైర్మన్లు గా జి .తిరుపతి బాబు, కే .సత్తిబాబు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ లు గా ఎం వీరయ్య దొర, పి.వి. రమణ, ఎల్. సురేష్ కుమార్, ఎం. కృష్ణమూర్తి, ఎస్. పవన్, ఆర్ వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా పి. బాబురావు, జీ .కనకయ్య, కే .చిరంజీవి, జి .మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గా కే. వెంకటేష్, ట్రెజరర్ గా కే బాబురావు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బి. గంగరాజు, వి. తలుపులు, కే . మత్స్యలింగం, ఎం. దేముడు, ఎల్. రామకృష్ణ, జి. మోహన్రావు, యు .మాణిక్యాలరావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన జేఏసీ అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జేఏసీ వేదికగా ఐక్యంగా పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ విధానాల్లో ఉద్యోగుల హక్కులకు భంగం కలిగిన ప్రతిసారి జేఏసీ తరపున బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని చింతపల్లి తాలూకాలోని అన్ని సంఘాలను కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని, విశ్వాసంగా విధులను నిర్వహిస్తానన్నారు. తమపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే కార్యవర్గ సభ్యులందరు సహకారంతో జేఏసీ ని మరింత బలవపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జేఏసీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున పరామర్శ



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 21.**మెరక ముడిడిదాం మండల టిడిపి సీనియర్ నాయకులు మండల రమణ మోహన్ రావు (చంటి )గారు ఈ రోజు ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది.

చంటి గారి కుటుంబ సభ్యులను ఉత్తరావల్లి గ్రామంలో విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున గారు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కిమిడి నాగార్జున మాట్లాడుతూ .. రమణ మోహనరావు మరణం పార్టీకి ముఖ్యంగా మెరకముడిదం మండలానికి తీరని లోటు అని ఆయన అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలోపేతానికి ఆయన కృషి మరువలేనిది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెరక ముడిదం మండలం టిడిపి నాయకులు తాడ్డే సన్యాసినాయుడు, కెంగువ ధనుంజయ, పిన్నింటి సన్యాసినాయుడు, ముదునూరు కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం మండలం టిడిపి నాయకులు తాడ్డేసన్యాసి నాయుడు, కెంగువధనుంజయ, పిన్నింటిసన్యాసినాయుడు, ముదునూరు కృష్ణమ రాజు (పొట్టి కృష్ణ ) తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో ఘనంగా రంజాన్ వేడుకలు

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21 :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ నియోజకవర్గంలో ఆనందోత్సాహాల మ ధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పెద్రీ వీధి, కోట వీధి, వన్ టౌన్ ప్రాంతాల్లో నిర్వహిం చిన రంజాన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిం చిన ముస్లిం సోదరులు పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముస్లిం కుటుంబ సభ్యులకు “ఈద్ ముబారక్” శుభాకాంక్షలు తెలియజేసి, పలువురితో పరస్పరం ఆలింగనం చేసుకుంటూ సౌహార్దతను చాటారు.పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పరస్పరం ఈద్ శుభాకాం క్షలు తెలియజేసుకుంటూ స్నేహభావాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాదిక్, హీరా, గఫూర్ లడ్డుబాయ్, హనీఫ్, దానేశ్, ప్రణీత్, రాజు, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ - ఉల్ - ఫితర్ (రంజాన్). వేడుకలు.

**దానధర్మాలకు ప్రత్యేకంగా జరుపుకునే పర్వదినం ఈద్ - ఉల్ - ఫితర్.**



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 21.** ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గడచిన నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక నమాజ్ లతో గడిపిన ముస్లింలు శుక్రవారం నెలవంక (చాంద్) రాకతో శనివారం ఈద్ – ఉల్ – ఫితర్ గా పిలుచుకునే రంజాన్ పర్వదినాన్ని పండగ నమాజ్ ను ఆచరించి ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మజీద్ ఎ క్యూబా లోనూ, అదేవిధంగా మండలంలోని తాజంగి మజీద్ లోనూ ముస్లింలు నమాజ్ లు ఆచరించారు. చింతపల్లి మజీద్ ఎ క్యూబా వద్ద మహిళలు పండగ నమాజ్ ఆచరించేందుకు ముస్లిం కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దీంతో గ్రామంలోని, చింతపల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ముస్లిం మహిళలు సైతం మజీద్ ఆవరణలో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో నమాజ్ లు ఆచరించారు. స్థానిక మజీద్ ఇమామ్ (మత గురువు) మొహమ్మద్ సాహిద్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) యొక్క విశిష్టతను వివరించారు. దానధర్మాలకు ప్రతీకగా ఈ రంజాన్ మాసాన్ని నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో (ఉదయం సహరి, సాయంత్రం ఇఫ్తార్ విందులతో) గడిపిన ముస్లింలు శుక్రవారం రాత్రి నెలవంక రాకతో ఉపవాస దీక్ష లను విరమించి శనివారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. వాజిబ్ నమాజ్ గా పిలువబడే ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పండగ నమాజ్ ను ఆరు అదనపు తక్బీర్ లతో ఆచరించడం ఆనవాయితీ, అందుకు అనుగుణంగా చింతపల్లి మజీద్ లో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో మజీద్ లో పురుషులు, మజీద్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరదా మాటున మహిళలు కలసి సుమారు 700 మందికి పైగా పండగ నమాజ్ కు హాజరు కావడం తో మజీద్ ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, మాజీ అధ్యక్షుడు షేక్ భాను, కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.




## గందవరంలో 35 లక్షలతో రామాలయం నిర్మాణం



**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 21 :**పద్మనాభం మండలంలోని గందవరం గ్రామంలో 35 లక్షల తో నిర్మించిన రామాలయంలో శని వారం సీతా రామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ట కార్యక్రమాన్ని ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన తరువాత 3000 మందికి అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించా రు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భీమిలి వైసిపి ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు పాల్గొని దైవ దర్శనం చేశా రు. ఈ ఆలయం నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన నాగేశ్వరరావు గుప్త సుమారు 20 లక్షలు ఖర్చు చేశారు అన్నారు. ప్రస్తుతం ఈ కుటుంబీకులు ఆ గ్రామంలో లేరు ఆనందపురం మండలం సొంఖ్యా గ్రామంలో నివాసం ఉంటు న్నారు. పూర్వం పెద్దలు ఆ గ్రామంలో జీవించి వలస పోయేటట్లు ఆయన తెలిపారు చెందిన సర్పంచ్ మురళి రాజు ఎంపీటీసీ రమణ రాజు ఆలయాన్ని నిర్మించాలని ఉద్దేశపూర్వకంగా తీసుకున్న నిర్ణయం కొంతమంది దాతలు కలిసి చేశారు.

## శ్రీ గరుడాద్రి కొండ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక: పెన్ పవర్, మార్చి 21:**జీవీఎంసీ పరిధి 65వ వార్డు భానోజీ తోట వాంబే కోలనీ గరుడాద్రి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో అంగరంగ వైభవంగా ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ప్రసాద వితరణ భక్తుల సహాయ సహకారాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నప్రసాద వితరణలో మేము కూడా పాల్గొనడం అదృష్టమని వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో పెదగంట్యాడ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ ఇ రామకృష్ణ, అప్పల రాజు,పెంటకోట రాజు, పూడి శాంతి మరియు ఆలయ సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాతా,శిశు వైద్య సేవలపై శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులకు ధృవ పత్రాలు అందజేత : డిఎంహెచ్ఓ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి21:** మాతా,శిశు ఆరోగ్య సంక్షేమమే ద్యేయంగా కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలు మేరకు మాతా,శిశు వైద్య సేవలకు సంబంధించి జిల్లా ఆసుపత్రి స్టాఫ్ నర్స్ లకు దక్షత, ఎస్.బి.ఏ , ఎన్ఎస్ఎస్.కె శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈమేరకు వారికి జిల్లా ఆరోగ్య కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం శిక్షణా ధ్రువ పత్రాలను డిఎంహెచ్ఓ అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగ శివజ్యోతి పర్యవేక్షణలో గైనకాలజిస్టులు డా. కమల, డా. త్రివేణి, పిల్లల వైద్య నిపుణులు డా. గణేష్ చైతన్య, డా. రాజీవ్ లు శిక్షణ అందజేశారు. ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలను నివారించడంలో నైపుణ్యతను పెంపొందించడం, ప్రసవానంతర కాలంలో బాలింత, నవజాత శిశువులకు ప్రాధమిక మరియు అత్యవసర సంరక్షణ అందించడం, హైరిస్క్ సమస్యలను ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారితీయకుండా సురక్షిత, సాదారణ ప్రసవం మొదలగు అంశాలపై శిక్షణ అందించారాని డా. బాస్కరరావు తెలిపారు. ఎస్.బి.ఏ పై 21 రోజులు, దక్షతపై 6 రోజులు, ఎన్ఎస్.ఎస్.కె పై 3 రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. గర్భిణీ,బాలింత,శిశు వులకు మెరుగైన వైద్య సేవలందించి మాతా,శిశు మరణాల నివారణ లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఐఓ డా వై. విజయ్ మోహన్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్ మోహనరావు, డా ఎం. వినోద్ కుమార్, ఇంఛార్జి డిపిహెచ్ఎన్ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ





**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 20) :**స్థానిక కాపువీధిలోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎపి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి పద్మావతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు చేరుకున్న స్పీకర్ దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు సన్నాయి మేళం మరియు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి కార్యక్రమాల్లో వారు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు స్పీకర్ దంపతులకు ఆశీర్వచనాలు అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి వారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసిపాత్రుడు కాపువీధి రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. ఆలయకమిటీ తరపున సన్యాసిపాత్రుడును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అలాగే జనసేన పార్టీ నాయకులు అప్పన దొరబాబు, అద్దేపల్లి గణేష్ కూడా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా 25 వేలు కమిటీ పెద్దలకు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సుబ్బన్న స్వామివారిని దర్శించుకుని ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సీపట్నం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ నేతేటి శరత్ కుమార ఆచార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. మద్యాహ్నం జరిగిన అన్న ప్రసాద వితరణలో భారీగా పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## పూజారిపాకల్లో సాంబారి దేవి ఘటాలు వైభవంగా ఊరేగింపు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 21:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పూజారిపాకలు గ్రామంలో బోడ కొండమ్మ సాంబారి దేవి ఘటాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధల నడుమ సాగిన ఈ వేడుక ప్రత్యేక శోభ సంతరించుకుంది.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘటాలను భక్తి భావంతో ఊరేగించారు. సంప్రదాయ వాద్యాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకను నిర్వహించారు.

## పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా రంజాన్ వేడుకలు





**గాజువాక: పెన్ పవర్, మార్చి 21:**ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా గాజువాక ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ తెలియజేశారు .బిసి.రో రోడ్డు ఈద్గా మైదానంలో పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వమత సమైక్యతకు నిదర్శనం గాజువాక ప్రాంతమని అందరూ కలిసికట్టుగా అన్ని పండగలు చేసుకోవడం గాజువాకలో మంచి వాతావరణమని కూటమి ప్రభుత్వంలో ముస్లిం ల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మసీదు ఇమాములకు ,మౌజనులకు బకాయి ఉన్న జీతం ఇఫ్తార్ విందులో 45 కోట్ల రూపాయలు విడుదల చేశారని, సూపర్ సిక్స్ లో భాగంగా ముస్లిం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని మసీదులకు ఈద్గాలకు దర్గాల నిర్మాణానికి ప్రభుత్వం చేయూతనిస్తుందని ఉర్దూ అకాడమీ అభివృద్ధికి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కి చాలా ఎక్కువ నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని చెప్పారు ఈ కార్యక్రమంలో 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, అజిమాబాద్ సున్ని జామా మసీదు ముత్తవల్లి మదిన వల్లి ఆన్సర్ వల్లి మోతి ఇషాక్ హాజీ అమీర్ జబ్బర్ మరియు మదీనా మసీదు నుండి రజివుల్లా షౌకత్ అలీ ఆరిఫ్ మరియు గౌసియా మసీదు నుండి రెహమాన్ లుక్మాన్ మరియు ఇమ్రాన్ గౌస్ మరియు యూత్ కమిటీలు అంజుమనే సిరతు నబి నూర్ పార్టీ, అంజుమనే గౌస్ పార్టీ ,మదీనా పార్టీ, గౌసియా నౌ జవాన్ సొసైటీ ,రాజా పార్టీ, కాజా గరీబ్ నమాజ్ పార్టీ మరియు ముస్లిం యూత్ వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని ఈద్గా మైదానంలో ప్రపంచం శాంతి గురించి నమాజ్ ప్రార్థనలు జరిపారు ఈద్గా మైదానంలో ఈద్ నమాజ్ అజీమాబాద్ సున్ని జామా మసీదు ఇమామ్ షాకీర్ నమాజ్ చదివించారు.

# గిరిజన రైతులకు “బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీపై“ ఉపాది శిక్షణ





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,మార్చి 21**:గిరిజన రైతు కుటుంబల జీవనోపాధి బలోపేతానికి బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమం అరకువ్యాలీలో విజయవంతంగా నిర్యహించడం జరిగిందని, ఈ శిక్షణన వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమగా నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టడం ద్వారా గిరిజన రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.సినయ్య తెలిపారు.శనివారం అరకువ్యాలీ పశువైద్య ఆసుపత్రిలో గిరిజన రైతులకు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని తెపారు.ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఐటీడీఏ ట్రైకార్ హీఫర్ ఇంటర్నేషనల్ మరియు చేఫ సంస్థలు సంయుక్తంగా నిర్వహించగా, సచివాలయ పశువైద్య సహాయకుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గిరిజనుల జీవనోపాధి, అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు అమలవుతున్న కార్యక్రమాలకు అనుసంధానంగా ఈ శిక్షణ నిర్వహించబడిందని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి అరకువ్యాలీ మండల పశువైద్య అధికారి డాక్టర్ కె. సీనయ్య,ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 187 మంది బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ లబ్ధిదారులను ఎంపిక చేయగా, వారు బోండాం, చినలబుడు, చోంపి, కొత్తబల్లుగూడ, పెదలబుడు, సిరగాం పంచాయతీలకు, చెందిన గ్రామస్తులకు ఎంపిక చేసిన లబ్ధిదారులందరికి ఈ కార్యక్రమంపై శిక్షణ ఇస్తున్నారు.హాజరైన రైతులకు నాటు కోళ్ల పెంపకం, సంరక్షణ, వ్యాధి నివారణ, ఆహార నిర్వహణ మరియు మార్కెటింగ్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అరకువ్యాలీ మండల పశువైద్య అధికారి డా. కె. సీనయ్య మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీద్వారా ఒక సుస్థిరమైన జీవనోపాధి మార్గంగా మారుతోందన్నారు. నాటు కోళ్ల పెంపకం ద్వారా గిరిజన కుటుంబాలు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయం పొందడమే కాకుండా కుటుంబాల పోషకాహార భద్రతను కూడా పెంపొందించుకోవచ్చన్నారు. గిరిజన మహిళలు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించడం వల్ల వారి ఆర్థిక సాధికారతకు కూడా ఇది దోహదపడుతోందని తెలిపారు.


అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మరియు పేదరికాన్ని తగ్గించడం లక్ష్యంగా బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ వంటి జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖతో పాటు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థల సహకారంతో గిరిజన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమనికి పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా నిరంతరం సుమారు 45 రోజుల వయసు వచ్చినంత వరకు కొడ్లకు రోగా నిరోధక టీకాలు ఇస్తూ, పర్యవేక్షణతో పాటు 50 నాటు కోడి పిల్లలను అందజేస్తామని తెలిపారు. అదనంగా కోళ్ల గూడెం (కేజ్) నిర్మాణానికి ఆర్థిక సహాయం, కోళ్లకు అవసరమైన టీకాలు మరియు ఆహారం (ఫీడ్) కూడా అందించబడుతుందని వివరించారు. రైతులకు వ్యవసాయంతో పాటు అనుబంధ కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఆదాయం పెంపొందించుకోవచ్చని సూచించారు. కోడి పిల్లల సంరక్షణ, సరైన ఆహార నిర్వహణ, వ్యాధి నివారణ చర్యలు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించామని, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ ద్వారా ఒక కుటుంబం సుమారు 15 నుండి 20 నాటు కోళ్లను పెంచితే గుడ్లను విక్రయం, కోళ్ల విక్రయం ద్వారా నెలకు రూ.3,000 నుండి రూ.6,000 వరకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ ఆదాయం కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పిల్లల విద్య,ఇంటి ఖర్చులు,కుటుంబ ఆరోగ్య ఖర్చులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అదే విదంగా గుడ్లు కుటుంబ సభ్యులకు ముఖ్యమైన పోషకాహారాన్ని అందిస్తాయని తెలిపారు.

స్థానిక సచివాలయ పశువైద్య సహాయకులు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ లబ్ధిదారులను ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై వారికి కృతలు తెలుపుతూ,లబ్ధిదారులు అంతగానో సమీకరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ పశువైద్య సహాయకులు అనంతరావు, శ్రీమతి ఈశ్వరమ్మ, రఘు, త్రినాధ్, అప్పలరాజు, కృష్ణ తదితరులు పాల్గోని లబ్ధిదారులకు మార్గదర్శకత్వం అందించారు. అలాగే జె. శంభశివరావు, వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ - ఉల్ - ఫితర్ (రంజాన్).

✷ దానధర్మాలకు ప్రత్యేకగా జరుపుకునే పర్వదినం ఈద్ - ఉల్ - ఫితర్.





**స్టాఫ్ రిపోర్టర్,గూడెం కొత్తవీధి, చింతపల్లి,పెన్ పవర్,మార్చి 21**:ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గడచిన నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక నమాజ్ లతో గడిపిన ముస్లింలు శుక్రవారం నెలవంక (చాంద్) రాకతో శనివారం ఈద్ – ఉల్ – ఫితర్ గా పిలుచుకునే రంజాన్ పర్వదినాన్ని పండగ నమాజ్ ఆచరించి ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మజీద్ ఎ క్యూబా లోనూ, అదేవిధంగా మండలంలోని తాజంగి మజీద్ లోనూ ముస్లింలు నమాజ్ లు ఆచరించారు. చింతపల్లి మజీద్ ఎ క్యూబా వద్ద మహిళలు పండగ నమాజ్ ఆచరించేందుకు ముస్లిం కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దీంతో గ్రామంలోని, చింతపల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ముస్లిం మహిళలు సైతం మజీద్ ఆవరణలో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో నమాజ్ లు ఆచరించారు. స్థానిక మజీద్ ఇమామ్ (మత గురువు) మొహమ్మద్ సాహిద్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) యొక్క విశిష్టతను వివరించారు. దానధర్మాలకు ప్రతీకగా ఈ రంజాన్ మాసాన్ని నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలతో (ఉదయం సహరి, సాయంత్రం ఇఫ్తార్ విందులతో) గడిపిన ముస్లింలు శుక్రవారం రాత్రి నెలవంక రాకతో ఉపవాస దీక్షలను విరమించి శనివారం రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. వాజిబ్ నమాజ్ గా పిలువబడే ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పండగ నమాజ్ ను ఆరు అదనపు తక్బీర్ లతో ఆచరించడం ఆనవాయితీ, అందుకు అనుగుణంగా చింతపల్లి మజీద్ లో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో మజీద్ లో పురుషులు, మజీద్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరదా మాటున మహిళలు కలసి సుమారు 700 మందికి పైగా పండగ నమాజ్ కు హాజరు కావడం తో మజీద్ ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా సాహెబ్, వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ భాయ్ మాజీ అధ్యక్షుడు షేక్ భాను, కమిటీ సభ్యులు, మరియు యూత్ కమిటీ సభ్యులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21 :**పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శనివారం సాయంత్రం విశాఖ జనసేన పార్టీ నగర కార్యాలయంలో పంపిణీ చేశారు. దక్షిణ నియోజకవర్గానికి చెందిన వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడిన పేద కుటుంబాలు చికిత్స అనంత రం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసు కోగా, ప్రభుత్వం వారి ఆసుపత్రి ఖర్చుల నిమి త్తం ఆర్థిక సహాయం మంజూరు చేసింది.ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ లబ్దిదారులకు చెక్కులను అందజే శారు. మొత్తం రూ. 6,78,672 విలువైన చెక్కు లు పంపిణీ చేయడం జరిగింది.

లబ్దిదారుల వివరాలు 29 వ వార్డు బల్లంకిలా శ్రీనివాసరావు రూ. 73,752,39వ వార్డు మైలపల్లి జోగేంద్ర రూ. 4,00,000,39వ వార్డు దూడ దానమ్మ రూ. 54,838,39వ వార్డు కంచర్ల గణేష్ రూ. 35,000

36వ వార్డు జామి బాలరాజు రూ. 33,752, 37 వ వార్డు మైలపల్లి గోవింద్ రూ. 41,906,34 వ వార్డు బొడ్డి నారాయణ రూ.25,424,35 వ వార్డు దమ్ము కుమారి రూ. 14,000,ఈ కార్యక్ర మంలో లబ్దిదారులతో పాటు సంబంధిత వార్డు ల మాజీ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు, కూట మి నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగిందని తెలిపారు.

## విశాఖలో అంతర్జాతీయ హోటల్ రంగానికి ఊపు

### రూ.250 కోట్లతో ‘హయత్’ ఫైవ్ స్టార్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21 :**విశాఖ తీర నగరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. సాగర్‌నగర్‌ఎండాడ ప్రాంతంలో ప్రతి ష్టాత్మక ‘హయత్’ ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణా నికి శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భూమి పూజ నిర్వహిం చారు.సుమారు రూ.250 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ హోటల్ ప్రాజెక్ట్‌ను పీవీఆర్ గ్రూప్ చేపడుతోంది. రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు నాయకత్వంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ ద్వారా కుదిరిన ఒప్పందాలు క్రమంగా కార్యరూపం దాల్చుతున్నాయని తెలిపారు. విశాఖపట్నం వేగంగా ‘గ్లోబల్ సిటీ’గా ఎదుగుతు న్న నేపథ్యంలో ఈ తరహా అంతర్జాతీయ స్థాయి హోటళ్లు పర్యాటక రంగానికి మరింత బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు.ప్రపంచ స్థాయి సౌకర్యాలతో రూపొందనున్న ఈ హోటల్‌లో ఆధునిక కాన్ఫరెన్స్ హాళ్లు, కార్పొరేట్ మీటింగ్స్ కు అనుకూల వేదికలు, ఫైన్ డైనింగ్ రెస్టారెంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే విధంగా లోకల్ నుంచి గ్లోబల్ వంటకాల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఇప్పటికే వరుణ్ గ్రూప్, రాడిసన్ బ్లూ వంటి హోటళ్లతో విశాఖలో ఆతి థ్య రంగం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, హయత్ హోటల్ ప్రవేశం నగర ప్రతిష్టను మరిం త పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, హయత్ హోటల్ ప్రతినిధులు, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, పర్యాటక శాఖ అధికారు లు, హోటల్ అసోసియేషన్ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదలపై మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు



**భీమిలి ,పెన్ పవర్,మార్చి 21 :**రాష్ట్ర యువతకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉగాది పర్వదినాన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినందుకు రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి భీమిలి నియోజకవర్గ టీడీపీ యువనేత గంట రవితేజ కృతజ్ఞతలు తెలిపారు.తెలుగు నూత న సంవత్సరం సందర్భంగా గంటా రవితేజ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గానికి చెందిన తెలుగు యువత నాయకులు, ప్రతినిధులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్యను గుర్తించి ప్రణాళికాబద్ధంగా ఉద్యోగా ల భర్తీ చేపట్టడం అభినందనీయమని పేర్కొ న్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతో ప్రభుత్వం దీర్ఘకాలం స్థిరంగా కొనసాగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్ర యువతలో నూతన ఉత్సాహా న్ని నింపే విధంగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రభు త్వంపై విశ్వాసాన్ని మరింత పెంచిందని గంట రవితేజ అభిప్రాయపడ్డారు.

## నర్సీపట్నంలో డి.హెచ్.పి.యస్ 2వ జిల్లా మహాసభలు




**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చి 20) :**అనకాపల్లి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి రెండవ జిల్లా మహాసభ నర్సీపట్నంలో ఘనంగా జరిగింది. ముందుగా అబీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడ నుండి శ్రీకన్య కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కృష్ణా ప్యాలస్ లో మహాసభ ప్రారంభోపన్యాసం డిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ చేస్తూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు తీవ్రంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ఉత్తరాది రాష్ట్రాల్లో దళితుల సంస్కృతిపై తీవ్రమైన దాడి చేశారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం పెట్టుబడిదారులకు రూపాయికి ఎకరం భూమి ఇస్తామంటున్నారని, ఇల్లు లేని నిరుపేదలకు స్థలాల గురించి మాట్లాడడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో దళితులకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ దళితులంతా ఐక్యంగా ఉద్యమించి మన హక్కులను సాధించుకోవాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని నీరుగార్చి దళితులకు అన్యాయం చేసిందని అన్నారు. సనాతన ధర్మం పేరుతో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగ స్థానంలో తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, అందులో భాగంగా రాజ్యాంగంపై చట్టసభలో సాక్షిగా పలు మార్లు దాడి జరిగిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రాజన్న దొరబాబు మాట్లాడుతూ దళిత హక్కుల పోరాట సమితి నిర్వహించే కార్యక్రమాలు అన్నిటికీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. దళితుల హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య పాల్గొని ఏ సమస్యలైనా నా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనకాపల్లి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.సి.హెచ్ రాజబాబు మాట్లాడుతూ జిల్లాలోని దళితులపై జరిగిన అనేక దాడులపై దళిత హక్కుల పోరాట సమితి పూర్తిస్థాయిలో స్పందించి పోరాటం చేస్తుందని అన్నారు. దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములు ఇతరుల చేతుల్లో ఉన్నాయని, తిరిగి వాటిని వారికి అప్పగించి రక్షణ కల్పించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు పరచడం ద్వారా నిరంతరం దళితులపై జరిగే దాడులకు అడ్డుకట్టు వేయొచ్చని అన్నారు. అనంతరం 39 మందితో జిల్లా కౌన్సిల్లో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడుగా డాక్టర్ డిసిహెచ్ రాజబాబు, జిల్లా అధ్యక్షులుగా వడలు శివ ప్రకాష్, జిల్లా కార్యదర్శిగా పెద్దాడ లవరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బందులు సుబ్బలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లవరాజు, బీహెచ్కే సీనియర్ నాయకులు కొండప్పరావు గారు, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి రాంబాబు, డిహెచ్పిఎస్ వైస్ ప్రెసిడెంట్ వై పాపారావు, కేవీఎస్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, డీఎస్పీఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగరత్నం, బండ్ల కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొన్నారు.


# అల్లాహ్ చూపిన మార్గం దాతృత్వం రంజాన్ సందేశం

**మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21:** రంజాన్ పండుగ సందర్భంగా జీవీఎంసీ 34వ వార్డు అచ్చియమ్మపేట మసీదులో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు హృదయపూర్వకంగా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు పూర్తి చేసి రంజాన్ పండుగను జరుపుకోవడం ముస్లింల గొప్ప సంప్రదాయమ ని పేర్కొన్నారు. అల్లాహ్ చూపిన మార్గం శాంతి, దాతృత్వం, పేదవారికి సహాయం చేయడం అని అన్నారు. క్రమశిక్షణ, ధార్మిక చింతన, పరస్పర గౌరవంతో జీవించడం రంజాన్ పండుగ యొక్క విశిష్టత అని వివరించారు. అల్లా అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని, సమాజంలో సత్సంబంధాలు పెంపొందాలని ఆకాంక్షించారు. మతభేదాలు పక్కన పెట్టి అన్ని పండుగలను ఐకమత్యంతో జరుపుకోవడం ద్వారా సామరస్య వాతావరణం ఏర్పడుతుం దని తెలిపారు. హిందూ, ముస్లిం సమాజాలు సోదరభావంతో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ముస్లింల అభ్యున్నతికి కృషి చేసిన నాయక త్వానికి ఎల్లప్పుడూ వారి మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చివరిగా, సమాజంలో శాంతి, స్నేహభావం, సామరస్యాన్ని పెంపొం దించడమే ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మసీదు నిర్వాహకులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి

- నమాజ్ స్థల వివాదాన్ని పరిష్కరిస్తామని హామీ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్,మార్చి 21:** పవిత్ర రంజాన్ సందర్భంగా పాడేరు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం, సాధికారత మరియు సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పాడేరు నియోజకవర్గంలో తాత ముత్తాతల కాలం నుంచి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లుగా సౌహార్దంతో జీవిస్తున్నామని తెలిపారు. నమాజ్‌కు సంబంధించిన స్థల వివాదంపై స్పందిస్తూ, ఇరు వర్గాలతో సామరస్యంగా చర్చలు జరిపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనపై చూపుతున్న ప్రేమను ఎప్పటికీ మరువబోనని ఆమె అన్నారు. ఇటీవల రంజాన్ సందర్భంగా ఇమాములు, మౌజాములకు గౌరవ వేతనంగా రూ.180 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలకు 'ఎన్‌టీఆర్ భరోసా' కింద రూ.3,511.47 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. 'తల్లికి వందనం' పథకం కింద 8,62,351 మంది తల్లులకు రూ.1,293.53 కోట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. అలాగే 61,448 మంది మైనార్టీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌గా రూ.170.65 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సురేష్ సహా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యం యం సి బాయ్స్ ఆధ్వర్యంలో రంజాన్ ప్రార్థనలు

**ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరుల రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు(దువా)**
**13వ వార్డు ఆరిలోవ శివాజీ నగర్ 1 మహమ్మదీయ మసీద్ లో రంజాన్ వేడుక**






**విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 21:** ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలో పాల్గొని ఐదుసార్లు నమాజ్ పాటిస్తారు. చాంద్రమాన కాల ప్రకారం ఇస్లామియా క్యాలెండర్లో తొమ్మిదవ నెలనే రంజాన్ మాసం మరి ఈ మాసాన్ని ముస్లిములు. పవిత్రమైనదిగా భావించటానికి గల ప్రధాన కారణం ఈ మాసంలోనే దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భవించబడింది అనేది వీరినమ్మకం, ప్రార్థనలు ఉపవాస దీక్షలు దానధర్మాలతో సాగుతుంది మానవులను కష్టాల నుండి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు భావిస్తారు. కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు భావిస్తారు. ఈ మాసంలో రోజుకి ఐదు సార్లు నమాజ్ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు ఈ మాసం ఎంత పవిత్రమైనదిగా భావిస్తారు దానధర్మాలతో ఈ మాసం సాగుతుంది మానవులను కష్టాల నుండి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు భావిస్తారు. ఆధ్యాత్మిక చింతన దయ కరుణ ప్రేమ ఉపకారం మానవసేవ ఐక్యతను పెంపొందించి మనిషి మంచివైపు నడిపించే విధంగా భగవంతుడు సృష్టించారన్నది ఇది ప్రధాన నమ్మకం. పవిత్ర రంజాన్ సందర్భంగా ఆరిలోవ శివాజీ నగర్1 మహమ్మదీయ మసీదు సభ్యులు ఎం ఎం సి బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీకాంత్ నగర్ పార్కులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప ప్రాంత ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులు ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుని ఈద్గా మైదాన్ ప్రాంతం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిర్వాహకులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన నమాజ్ లో పవిత్ర ఖురాన్ నుండి లేఖనాలు ద్వారా వచనాలు చదివి సత్ప్రవర్తన కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని ఒకరికి ఒకరు సహాయపడే గుణం ప్రతి ముస్లిం సోదరులు కలిగి ఉండాలని పొరుగువానికి సహాయ సహకారాలు అందించాలని. ప్రపంచంలో జరుగుతున్న ఘోర యుద్ధాలు సద్దుమనిగి ప్రపంచం శాంతియుత వాగ్దానం కలిగి ఉండాలని దానికోసం ప్రతి ఒక్కరు "దువా"చేయాలని ముస్లిం పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీర్ సాహెబ్, హుస్సేన్,అబ్దుల్ వారష్ .ఫీర్, చిన్న మదీనా,రెహమాన్, సలీం, నూర్ సాహెబ్,అబ్దుల్ రెహమాన్, సుభాన్,ఇబ్రహీం అబ్దుల్ వహీర్,బాబ్జి.ముస్లిం పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పై వివక్ష
## ప్రభుత్వ వైఫల్యాలను బహిర్గతం చేయాలి కె.కె. రాజు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 21:** విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మరియు ఐటీ విభాగం సమావేశం శనివారం జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు ముఖ్య అతిథిగా హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లా సోషల్ మీ డియా అధ్యక్షులు బొండా ఉమామహేశ్వర రావు, జిల్లా ఐటీ అధ్యక్షులు మెరుగ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ కార్యకర్త లు, నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె. రాజు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలు అప్ప గించిన అధికారాన్ని సమర్థవంతంగా వినియో గించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించా రు. ప్రజా ప్రయో జనాలను పక్కనపెట్టి స్వార్థ పూరిత రాజకీయాల కోసం అధికారాన్ని దు ర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు పార్టీ అధ్యక్షు లు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న విస్తృత ప్రజాదరణను తట్టుకోలేకే ప్రతిప క్షాలు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నా యని ఆయన అన్నారు. జగన్ ప్రజల్లోకి వెళ్లినప్పుడు లభించే అపార స్పందనే దీనికి నిదర్శనమని పేర్కొ న్నారు. సోషల్ మీడియా కేవలం పోస్టులు పెట్టే వేదిక కాదని, అది ప్రజల్లో చైతన్యం కలిగించే శక్తివంతమైన సాధనమని కె.కె. రాజు స్పష్టం చేశారు. సమాజంలో జరుగు తున్న అన్యా యాలు, అక్రమాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా & ఐటీ విభాగం బాధ్యత అని తెలిపారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా 2019 ఎన్నిక ల్లో పార్టీ విజయానికి ఇది బలమైన ఆయుధం గా నిలిచిందని గుర్తు చేశారు. విశాఖపట్నం రా ష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరమ ని, ఇక్కడి పరిణా మాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపుతా యని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాం తంపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని, విశాఖలో భూ అక్రమాలు, స్కాంలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా & ఐటీ విభాగం మరింత చురుకుగా పనిచేసి ప్రజలకు వాస్త వాలను చేరవేయాలని, కూటమి పార్టీ దుష్ప్ర చారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో, సృజనాత్మకంగా పనిచేసి ప్రజలతో అనుసంధానం పెంచుకోవా లని సూచించారు. సోషల్ మీడియా ద్వారానే ప్రభుత్వ వైఫల్యాలను బలంగా ప్రజలకు తెలియజేయగలమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గర్భాపు అనిల్ శర్మ, గోపిరాజు వంక, బేవర జగదీశ్వరరావు, గొండేసి పెంటరెడ్డి, గొర్లి నవీన్, గీతారెడ్డి, టి. అశోక్, నాగిరెడ్డి పోలిశెట్టి, బొడ్డేటి వేణుగోపాల్, బేవర మహేష్, దండ గణేష్, తంథాటి సంపత్ కుమా ర్, ఉమ్మిడి బాల మురళి తదితరులు, జిల్లా, నియోజకవర్గ, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలే పార్టీ బలం

**ఓటర్ జాబితా పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి మళ్ల విజయ ప్రసాద్**





**ములగాడ, పెన్ పవర్, మార్చి 21 :** పార్టీ నిర్మాణంలో బూత్ స్థాయి కమిటీల పాత్ర అత్యంత కీలకమని మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజ కవర్గ క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆధ్వ ర్యంలో, పార్టీ పరిశీలకులు డా. జహీర్ అహ్మద్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ ఓటర్ జాబితా ధృవీకరణపై పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ లెవల్ ఏజెంట్లు నిర్వహించాల్సిన బాధ్య తలు అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దాన్ని సద్వి నియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని, అదే సమయంలో టెక్నాలజీ దుర్వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా పేర్లు చేర్చడం, తొలగిం చడం వంటి అంశాలపై కట్టుదిట్టమైన పర్యవేక్ష ణ అవసరమని తెలిపారు. ముఖ్యంగా పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చా రు. అవసరమైతే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పా టు చేసి, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయంతో పని చేయాలని సూచిం చారు. అధికార పక్షం అనుచిత చర్యలకు అవకాశం ఇవ్వకుండా క్రమబద్ధమైన వ్యవస్థతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జియ్యాని శ్రీధర్, బల్ల లక్ష్మణ్ రావు, గులివిందల లావణ్య, గుండపు నాగేశ్వరరావు, పిల్లా కన్నబాబు పాల్గొ న్నారు. అలాగే వార్డు అధ్యక్షులు, పార్టీ పరిశీల కులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జిల్లాలో డిమాండ్ కు సరిపడా గ్యాస్ సరఫరా

- అవసరం మేరకు మాత్రమే బుకింగ్ చేసుకోవాలి
- గ్యాస్ పొదుపుగా వాడుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి, 21:** జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ కు కొరత లేదని, డిమాండ్ కు సరిపడా సరఫరా జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు.

గ్యాస్ కోరకు ప్రజలు ఆందోళన చెందవద్దని డిమాండ్ సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలక్టర్ తెలిపారు. ప్రతీ ఒక్కరూ గ్యాస్ పొదుపుగా వాడుకోవాలని జిల్లా వాసులకు ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు అవసరం మేరకు మాత్రమే గ్యాస్ కొనుగోలు చేయాలని, ఆందోళన చెంది అనవసరంగా బుకింగ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

డిమాండ్, సప్లయిలో అంతరాన్ని తగ్గించుటకు తగు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులను అదేశించారు. గ్యాస్ డిమాండ్ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపట్టాలని తెలిపారు.

# ఆర్.ఆర్.వి.పురం జంక్షన్‌లో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**బెహరా భాస్కరరావు చేతుల మీదుగా కానుకలు పంపి**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చ్ 21 :** సరోజినీదేవి పరిధిలోని 92వ వార్డు ఆర్.అర్.వి.పురం జంక్షన్‌లో రంజాన్ పండుగ సందర్భంగా శనివారం సాంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బెహరా భాస్కరరావు చేతుల మీదుగా పండుగ కానుకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం మరియు సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సమాజానికి చెందిన ప్రముఖులు షేక్ ఖాదర్, షేక్ బడేసా, షేక్ మహబూబ్, షేక్ హుస్సేన్, షేక్ బాబ్జి, షేక్ నిజాముద్దీన్, షేక్ బాషా పాల్గొన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు ధవళ మోహన్, గొంతిన నాగరాజు, బెహరా సత్యనారాయణ, జెర్రిపోతుల ఈశ్వరరావు, నమ్మి రమణ, ఏనుగుల పాపారావు, చిక్కాల బాబ్జి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పండుగ సందర్భంలో పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సామరస్య



వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.

# విశాఖ పశ్చిమలో ఘనంగా రంజాన్ వేడుకలు





**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 21 :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఆనందోత్సాహాల మధ్య ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గణబాబు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీహరిపురం మెయిన్ రోడ్ సమీపంలోని ఈద్గా మరియు ఖబ్రిస్తాన్ ప్రాంగణంలో ఉదయం జరిగిన ప్రార్థనల్లో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే గణబాబు అక్కడికి చేరుకుని ముస్లిం పెద్దలను, యువతను అభివాదం చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికిన ముస్లిం వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణ, ఉపవాసం, దాతృత్వం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం సమాజ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ పవిత్ర రోజున ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సోదరభావంతో రంజాన్ వేడుకలు జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## సింహాచలంలో భక్తుల సౌకర్యాలపై ఈవో ఆకస్మిక తనిఖీ





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 21 :** పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని, సింహాచలం దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకట్రావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కొండపై నుండి కాలినడకన మెట్ల మార్గం ద్వారా దిగువకు ప్రయాణిస్తూ ఈవో స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. మార్గమధ్యలో పారిశుద్ధ్య నిర్వహణ తగిన విధంగా లేకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భక్తులకు కనీస సౌకర్యాల కల్పనలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని సిబ్బందిని ఈవో గట్టిగా హెచ్చరించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెట్ల మార్గాన్ని ప్రతిరోజూ ఉదయం శుభ్రపరచాలి, పనులు పూర్తైన తర్వాత ఫోటోలు పంపాలి, అని శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కాలినడకన వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్ల మార్గం మధ్యలో తక్షణమే మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. అవసరమైన ప్రదేశాల్లో మంచినీటి ట్యాప్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. అని ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ తాతాజీ, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే దేవస్థానం ప్రథమ కర్తవ్యమని ఈవో పునరుద్ఘాటించారు. మెరుగైన సేవలందించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## జోలపుట్టులో ఘనంగా రంజాన్ వేడుకలు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 21.** ఆంధ్రా ఒడిస్సా సరిహద్దు జోలాపుట్టులో రంజన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధాలతో ఘనంగా జరుపుకున్నారు. జోలాపుట్టు పంచాయతీ సరిహద్దులో గల మసీదులో ముతో వల్లీ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో మసీదులో చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. ప్రేమ సోదర భావం శాంతికి చిహ్నమే రంజన్ పర్వదినం అని అన్నారు. ప్రతి ఏడాది లాగానే హిందూ ముస్లిం సోదరులు కలిసి రంజాన్ వేడుకలు జరుపుకోవటం మత సామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అజరుద్దీన్ కోశాధికారి అహ్మద్ వైస్ కార్యదర్శి గౌస్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు ఎండి సులేమాన్ మున్నా ఎండి భాష ముస్తఫా మహమ్మద్ ఎండిచున్ను అన్వర్ కబుర్ జాకీర్ అజ్జు ఇమ్రాన్ హనీ తదితర మత పెద్దలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి మెగా బూస్ట్

### అనకాపల్లి స్టీల్ ప్లాంట్‌తో రూపురేఖలు మార్పు: పట్టాభి



**విశాఖ, పెన్ పవర్ మార్చి 21:** అనకాపల్లిలో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌తో ఉత్తరాంధ్ర ప్రాంతం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభి రాం తెలిపారు. శనివారం విశాఖలోని 24వ వార్డులో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రాజెక్ట్ వివ రాలతో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లా డిన పట్టాభి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధా న్యతనిస్తూ చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ చొరవతో అనకా పల్లిలో భారీ స్థాయిలో స్టీల్ ప్లాంట్ స్థాపనకు మార్గం సుగమమైందని చెప్పారు. సుమారు 2200 ఎకరాల్లో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబ డితో ఏర్పడనున్న ఈ ప్లాంట్ వార్షికంగా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉండనుంది. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్లలో ఒకటిగా నిలిచే ఈ ప్రాజెక్ట్ 2029 నాటికి పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఈ ప్రాజె క్ట్ ద్వారా సుమారు 55 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, మరిన్ని వేల మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అదనం గా, రూ. 1234 కోట్లతో ఎర్త్ మూవర్స్ సంస్థ, రూ. 784 కోట్లతో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించనున్నట్లు తెలి పారు. ఇక గ్రీన్ హైడ్రోజన్ సిటీ, క్లీన్ టెక్ తయారీ సంస్థలు, మెడ్ టెక్ జోన్, టెక్స్టైల్ పరిశ్రమలు వంటి పలు ప్రాజెక్టులు కూడా ఉత్తరాంధ్రలో అమలు దశలో ఉన్నాయని, ఇవన్నీ కలిపి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 4 కోట్లతో అరసవల్లి దేవాలయం అభివృద్ధి.





- అభివృద్ది ఒనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రసాద్ స్కీమ్ ద్వారా 58 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు.

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 21:** ప్రపంచ దేశాల నుంచి భక్తులు తరలివస్తున్న ప్రసిద్ధ అరసవల్లి క్షేత్రాన్ని కేంద్ర ప్రభుత్వం 'ప్రసాద్' పథకం ద్వారా 58 కోట్ల రూపాయలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని ఇంద్రపుష్కరిణి ఆధునికీకరణ పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లు పాల్గొని పనులను ప్రారంభించారు. అరసవల్లి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మంత్రి అచ్చెన్నాయుడు కృషితో ఇప్పటికే ఇంద్ర పుష్కరిణి పనులకు 4 కోట్లు మంజూరయ్యాయని, కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకం కింద మరో 58 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వంటశాల, భోజనశాల, భక్తుల కోసం వసతి గృహాలు, విశాలమైన రహదారులను నిర్మిస్తామన్నారు. ఈ పనులను రెండు దశల్లో చేపట్టి త్వరలోనే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అరసవల్లి రథసప్తమిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన నాటి నుంచి భక్తుల తాకిడి గణనీయంగా పెరిగిందని, దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తున్నారని మంత్రులు పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో విశాలమైన రహదారులు, సెంటర్ లైటింగ్ పనులను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాలను పర్యాటక హబ్‌లుగా మార్చడమే లక్ష్యమని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వీడి కూటమి హయాంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చాపరాతి పాలెం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 21:** గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలోని చాపరాతిపాలేం కాలనీలో 50 మీటర్ల పొడవు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని పెదవలస సర్పంచ్ వంశీకృష్ణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వి. తిమోతి, వార్డు మెంబరు బాలరాజు, పెసా కార్యదర్శి దొరబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. కాలనీ ప్రజలకు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. కాలనీ వాసులు ఈ పనుల ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు.

## సోమవారం పాడేరులో వైసీపీ అత్యవసర సమావేశం

- హాజరు కావాలని మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 21:** అల్లూరి జిల్లాలో వైసీపీ నాయకుల అత్యవసర సమావేశం సోమవారం పాడేరులో నిర్వహించనున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు. పాడేరు వైసీపీ క్యాంప్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి అరకు పార్లమెంట్ పరిశీలకుడు చింతలపూడి వెంకటరామయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చెప్పారు. అలాగే పలువురు ముఖ్య వైసీపీ నాయకులు కూడా పాల్గొననున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలలోని వివిధ అనుబంధ విభాగాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దర్శనానికి ఐజీ గోపీనాథ్ జెట్టి

- 90 రోజుల భారీ భక్తుల రద్దీకి ముందస్తు భద్రతా ఏర్పాట్లు





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 21 :** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన గవరపాలెంలోని శ్రీ నూకాంబిక అమ్మవారిని విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జెట్టి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఐజీ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఐజీ ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు ముఖ్య సూచనలు చేశారు. రాబోయే 90 రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, క్యూ లైన్ల వద్ద తోపులాటలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, క్యూ లైన్లలో వేచి ఉండే భక్తులకు చల్లని తాగునీరు, మజ్జిగ అందించడంతో పాటు షామియానాలు ఏర్పాటు చేసి నీడ కల్పించాలని అధికారులకు సూచించారు. ఆలయానికి వచ్చే మార్గాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ట్రాఫిక్ ప్రణాళికలు సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, సహాయ కమిషనర్ యాళ్ల శ్రీధర్ ఐజీకి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ నారాయణ, ఎస్సై సంతోష్ కుమార్, ఆలయ ధర్మకర్తలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ రాట

- పెద్దగదిలి గ్రామ ఇలవేల్పు
- శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు
- కమిటీ సభ్యులు బుడుమూరి గోవిందు వెల్లడి





**విశాఖ తూర్పు, పెన్ పవర్, మార్చి 21:** పంచ గ్రామాల ఆరాధ్య దైవం, పెదగదిలి గ్రామ ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ వేదమంత్రాలతో పందిరి రాట నిర్వహించారు. మార్చి నెల 30వ తేది న తోలేళ్ళు, 31న అనుపు పలు సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రాట మహోత్సవ కార్యక్రమంలో బుడుమూరి గోవింద్, బుడుమూరి సత్యన్నారాయణ, బుడుమూరి కృష్ణ, బుడుమూరి చినరమణ, సియ్యాద్రి శ్రీనివాసరావు, బుడుమూరి రాంబాబు, మువ్వల శ్రీను, రాయి అప్పాజీ, బుడుమూరి చిరంజీవి, త్రినాద్ భవాని, డోల అప్పలరాజు, బుడుమూరి చంటి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com